
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి కంపెనీలపై ఐటీ దాడులు

**తాండూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్రంలో ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. వికారాబాద్ జిల్లా తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డికి చెందిన కంపెనీలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. శుక్రవారం తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డికి చెందిన ఆర్బీఎల్ కంపెనీలపై ఐటీ అధికారులు దాడులు చేయడం తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్‌లో శ్రీనివాస్‌రెడ్డికి చెందిన ఆర్బీఎల్ కంపెనీలపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఐటీ దాడులపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మనోహార్ రెడ్డికి సంబంధించి తాండూరు ప్రాంతంలో ఉన్న ఆర్బీఎల్ కంపెనీల్లో కూడా ఐటీ దాడులు కొనసాగుతాయని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్ర కలవరం నెలకొంది. ఉద్దేశపూర్వకంగానే అధికారి పార్టీ ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ఐటీ అధికారులను ఉసిగొల్పుతుందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై, నాయకులపై ఐటీ దాడులు చేసినా.. ప్రత్యక్ష దాడులకు పాల్పడినా భయపడేది లేదని.. తాండూరులో మనోహార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

## అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### -ఎన్నికల ప్రచారంలో మంత్రి సబితారెడ్డి



బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని మరోమారు కారుగుర్తుకు ఓటువేసి అశీర్వదిస్తే అనుకున్న లక్షాలను చేరుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలుపడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్తి పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిదిలోని నేదునూరు, మాన్యగూడ, పెద్దమ్మతాండ (దాసర్లపల్లితాండ), దాసర్లపల్లి, సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, సార్లరావులపల్లి, దెబ్బడగూడ, కందుకూరు, గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అయా గ్రామాలలో ప్రజలు భారీగా తరలివచ్చి సబితారెడ్డికి ఘనస్వాగతం పలుకుతు రోడ్డుషోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు ఎడారి తెలంగాణకు జలసిరులు అందించి అన్నపూర్ణగా చేసిన కేసిఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇదికేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ ఘనత అని తెలంగాణ ప్రజల కష్టాలు తెలుసుకోలేని ప్రజలవైపు కన్నెత్తి చూడని కాంగ్రెస్, బిజెపి లు ఈరోజు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని కర్ణాటకలో 5 గ్యారంటీలతో ప్రజలను మోసంచేసిన కాంగ్రెస్ ఇక్కడ 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసంచేయాలని చూస్తున్నదని వారి మాటలు నమ్మి మోసపోతే గోసపడతారని సబితారెడ్డి పేర్కొన్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల సమరంలో తెలంగాణ అబివృద్ధిని కోరే బిఆర్ఎస్ పార్టీ ఒకవైపు నిలిచిందని అధికార దాహంతో మాయమాటలతో ప్రజలను మబ్యపెట్టే పార్టీలు మరోవైపు నిలిచాయని ఈ విషయాలను ప్రజలు గమనించి సరైన వారికి ఓటు వేయాలని సబితారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు యం జయేందర్, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రామక్రిష్ణారెడ్డి, బాలమనిఅశోక్, మహేష్, రమేష్, రాంచంద్రారెడ్డి, రజిత, ఇందిరాదేవేందర్, కాకిరాములు, సురేష్, తోపాటు నాయకులు గణేష్‌రెడ్డి అంజయ్యగౌడ్, అమరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, చిరసాయిలు, గండు నర్సింహ్మా, ఉన్నివెంకటయ్య, మేఘనాద్‌రెడ్డి, యాదయ్య. రూప్‌చెందర్, అశోక్, తోపాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## గౌడవెల్లి గ్రామాన్ని పాత పంచాయతీగా పునరుద్దరించాలి

### -గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సిపాలిటీలోనైన విలీనం చేయాలని అధికారులకు వినతి

**మేడ్చల్, నవంబర్ 24. ప్రభాతవార్త ః**

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామాన్ని గ్రామ పాత రెవెన్యూ గ్రామ పంచాయతీగా పునరుద్దరించాలని లేదా మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలల్లో గాని విలీనం చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన నాయకుడు నరేందర్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి, కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు, పంచాయతీ రాజ్ కమిషనర్‌కు, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశాడు. మేడ్చల్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీల మధ్య ఉన్న గౌడవెల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామాలైన బాసురాగడి, జ్ఞానాపూర్ గ్రామాలను విడదీసి రాజకీయ కారణాలతో నిబంధనలకు విరుదంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో విలీనం చేశారని వినతిలో పేర్కొన్నాడు. కాని ఆ గ్రామాలకు ప్రత్యేక రెవెన్యూ గాని, నక్ష గాని ఏమి లేకున్నా సుమారు వెయ్యి ఎకరాల స్థలం భూములు ఆ మున్సిపాలిటీ లోకి వెళ్లాయని తెలిపాడు. గౌడవెల్లి రెవెన్యూ పేరుతో ఉన్న భూముల రెవెన్యూ ఆదాయాన్ని గత మూడు సంవత్సరాలుగా అక్రమంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ వసూలు చేస్తున్నారని ఆరోపించాడు. గ్రామ మనోభావాలకు విరుద్దంగా విడదీసిన గ్రామాలను తిరిగి గౌడవెల్లి పంచాయతీలో కలిసి పాత పరిధి పంచాయతీగా నైనా కొనసాగించాలని లేదా మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోనైనా తమ గ్రామాన్ని విలీనం చేయాలని నరేందర్‌రెడ్డి కోరాడు.

# మరో ఐదు రోజుల్లో ఎన్నికలు

## -కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టిన జిల్లా యంత్రాంగం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 24 ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాలైన రంగారెడ్డిలో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. మరో ఐదు రోజుల్లో ఎన్నికలు జరగనున్నందునా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వాహణ కోసం ఎక్కడ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రత పరమైన చర్యలు చేపడుతున్నారు. శాంతియుతంగా ఎన్నికల పక్రియ కొనసాగించడానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోలీకేరి జిల్లా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తు ముందు జాగ్రత చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని పట్టణాలు మున్సిపాల్టీలు, మండలాలు గ్రామాలు ఆయా కాలనీల వారిగా ప్రశాంతగా జరగడానికి తీసుకోవల్సిన జాగ్రతలపై జిల్లా పరిధిలోని రాచకొండ, సైబారాబాద్. కమీషనర్ల పరిధిలోని నియోజక వర్గాలల్లో సంబంధిత డిసిపిలు, ఎసిపిలు, ప్రత్యేక ఎన్నికల అధికారులు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు నిర్వహించారు. ఇప్పటికే రెవేన్యూ డివిజన్ల వారిగా జిల్లా పరిధిలో ఎన్నికల అధికారి కలెక్టర్ భారతీహోలీకేరి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘము కొంత మందిని డిల్లీ నుంచి కొంతమంది ఐపిఎస్, ఐఎఎస్ స్థాయిలో ఎన్నికల అధికారులను నియమించారు. నియమించిన అధికారులు ఇప్పటికే పలు సార్లు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల వారిగా ఎన్నికల నిర్వాహణలో తీసుకోవల్సిన జాగ్రతలపై సమీక్షలు నిర్వహించారు. శివారు ప్రాంతాలైన రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎల్‌బినగర్, మహేశ్వరం, ఇబ్రాహింపట్నం, కల్వకూర్తి, రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్. శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వాహణకోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు అదికారులు నియోజకవర్గాల వారిగా ప్రత్యేకంగా పర్యటనలు చేస్తు సంబంధిత అధికారులను అప్రమత్తము చేస్తున్నారు. మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఎల్‌బినగర్. నియోజకవర్గాలు పూర్తిగా నగరంలో కలిసిపోవడంతో పాటు ఈ నియోజకవర్గాల్లో అత్యదికశాతం ఒటర్లు ఉండడంతో ఈ ప్రాంతాలపై మరింత నిఘా ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న పరిస్థితులపై అవగాహణతో ముందుకు సాగడానికి ఎన్నికల అధికారులతోపాటు పోలీసు అధికారులు సమయత్తమవుతున్నారు. రాజకీయ పార్టీల పనితీరును, అభ్యర్థుల ప్రచారం తీరు తెన్నులపై కూడా కొంత నిఘా ఉంచారు. ఎన్నికలని యమావలిని ఉల్లంఘించే పార్టీలపై కూడా చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా ప్రధాన జాతీయ రహదారులతోపాటు జిల్లా పరిధిలోని లింక్ రోడ్లు ఇతర ప్రదాన రోడ్లపై కూడా తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల విదులు నిర్వహించే అధికారులు సిబ్బం దికి కూడా ఎక్కడ ఎలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. జిల్లాలో పోటి చేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల నియమావలిపై ప్రత్యేకంగా ఇప్పటికే తగిన నియమ నిబంధనలు జారీ చేశారు. ఎక్కడ ఏలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులు పోలీసు అధికారులు అదేశాలు ఇచ్చారు.

## పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎన్నికల పరిశీలకులు ఎస్‌కె జైన్, పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 24, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బ్యాలెట్స్ ఓట్ల సరళిని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, ఎన్నికల సాదారణ పరిశీలకులు ఎస్‌కె జైన్‌లు పరిశీలించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్స్ ఓట్ల సరళిని వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, ఓటు వేయటానికి వచ్చే ప్రతి ఓటర్‌కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు. ఫారం 13ఏ,13బి,13సిలను సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండ చూడాలని, పోస్టల్ బ్యాలెట్ నిర్వాహణ గురించి, రాజకీయ పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి తన విలువైన ఓటు వినియోగించాలని ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్స్ కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఇతర జిల్లాల నియోజకవర్గం నుంచి వచ్చి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఐడిఓసిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవటానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్స్ నోడల్ అధికారి వంశీమోహన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోరంబోకు స్థలం కబ్జా...

- -రూ,5 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా
- -రాత్రికి రాత్రే భవన నిర్మాణాలు
- -ఫిర్యాదు చేస్తున్న వారి వివరాలు కబ్జాదారులకు అందిస్తున్న బిల్ కలెక్టర్లు
- -కీసరలో మహిళలకు ఆరోగ్య ఉపకేంద్రం లేక ఇబ్బందులు
- -గ్రామ పంచాయతీ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- -కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం : తహశీల్దార్

**కీసర, నవంబరు24, ప్రభాతవార్తః**

పోరం బోకు స్థలాన్ని కబ్జా చేయడానికి కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారు. రూ 5 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న అటూ ప్రభుత్వ అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారు. వివారాల్లోకి వెళితే మండల కేంద్రమైన కీసర గ్రామం నుండి కీసర దాయరకు వెళ్లే ప్రధాన దారిలో సర్వే నంబరు 362లో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకుని ఉన్న సుమారు 2 వేల గజాలు ఉన్న పోరం బోకు స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు గతంలో స్థానిక ఎన్నికలకు ఓ కులస్థులు తమకు మద్దతు చేసినందుకు గానూ కృతజ్ఞతగా పాలకులలో కొందరు ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు ధారాదత్తం చేస్తున్నారు. ఇదే అదనుగా చూసుకొని కబ్జాదారులు రాత్రికి రాత్రే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఇందేటనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రశ్నించగా మాకూ తెలీదు అని గ్రామస్థులకు సమాధానం ఇస్తూనే, గ్రామపంచాయతీ సిబ్బంది కబ్జదారులకు సమాచారం అందిస్తున్నారు. ఇది కాకుండా ఫిర్యాదు చేస్తున్న వారి పేర్లు, వివరాలతో సహా గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు కబ్జాదారులకు తెలియజేస్తుండటంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కంచే చేను మేస్తుంది అనే సామేతను కీసర గ్రామపంచాయతీ కార్యాలయంలోని అధికారులు, పాలకులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారు. పోరంబోకు స్థలం కాపాడాల్సిన అధికారులు, పాలకులే ఇలా ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేస్తుండటంతో భవిష్యత్ తరాలకు ఎలాంటి సూచనలు అందిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరగగా, రెవెన్యూ అధికారులు దానిని అడ్డుకున్నారు. గ్రామానికి సమీపంలో ఉప ఆరోగ్య కేంద్రం లేక వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, గర్భిణీలకు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలసి, అక్కడ ఆసుపత్రి నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేయగా, అవేమీ మాకు పట్టనట్టూ పాలకులు ఓ కులస్థులకు ప్రభుత్వ భూమిని అప్పనంగా అప్పగించడం వల్ల గ్రామస్థులు కీసర పాలకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో మద్దతు తెలిపినంత మాత్రానా ఇలా ప్రభుత్వ భూమిని ఎవ్వరి సోత్తు అని కబ్జా చేసుకొమని చెబుతారని గ్రామస్థులు పాలకులను ప్రశ్నిస్తున్నారు. అది కూడా ఎవ్వరికి తెలియకుండా, రాత్రికిరాత్రే నిర్మించుకోవాలని సూచించడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతే కాకుండా ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే, బిల్ కలెక్టర్లు కబ్జాదారులకు ఫోన్ చేసి ఫిర్యాదుదారుల పేర్లు, వివరాలు తెలియజేయడం పట్ల కూడా గ్రామస్థులు బిల్ కలెక్టర్ల తీరుపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోరకు విధులు నిర్వహించాల్సిన బిల్ కలెక్టర్లు, ఇలా కబ్జాదారులకు కోవర్టులుగా వ్యవహరించిన వారి పట్ల కూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాగో స్థానిక నాయకులు, అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారు. వీరు చర్యలు తీసుకుంటారు అంటే నమ్మె ప్రసక్తి లేకుండా పొయింది. కావున భావి తరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా ఉండే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.



కీసరలో ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

### చర్యలు తీసుకుంటాం... తహసీల్దార్ అశోక్ కుమార్

కీసరలో ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుంది అనే విషయం మా దృష్టికి వచ్చింది. ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణలో విధులు నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా తగిన విధంగా చర్యలు తీసుకుంటాం. అదే విధంగా ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు.

# కలగానే మిగిలిపోయిన ఐటీ మార్కు ఏర్పాటు

- -హంగు ఆర్భాటాలతో శంకుస్థాపన
- -పునాదిరాయి కూడ పడని పరిస్థితి



మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ ఔటర్‌రింగురోడ్డు జంక్షన్ వద్ద ఐటీ పార్కు కోసం కేటాయించిన స్థలం

**మేడ్చల్, నవంబర్ 24. ప్రభాతవార్త ః**

మేడ్చల్‌లో ఐటీ పార్క్ ఏర్పాటు కళ కలగానె మిగిలిపోయింది. ఉద్యోగాలు వస్తాయని, తమ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎదురు చూసిన ఆశలు అడియాశలుగానె మిగిలిపోయాయని విద్యార్థులు, యువకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మేడ్చల్ ప్రాంత యువతతో పాటు పరిసర జిల్లాల యువతకు కూడ ఐటీ ఉద్యోగాలు కల్పించాలనె ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం నగరానికి ఉత్తర ప్రాంతమైన మేడ్చల్‌లో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. అందుకు పలు స్థలాలను పరిశీలించిన అధికారులు మేడ్చల్ పట్టణ సమీపంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ జంక్షన్‌కు ఆనుకుని ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటి స్థలాన్ని ఎంపిక చేశారు. సుమారు ఎనిమిది ఎకరాలు ఉన్న ఈ స్థలంలో ఉన్న మార్కెట్ కమిటి కార్యాలయం, విశాలమైన రెండు ఆధునాతన గోదాములు, ధాన్యం నిలువ షెడ్డును ఆగమేఘాల మీద తొలగించారు. శంఖుస్థాపన కోసం మంత్రి మల్లారెడ్డి స్వయంగా పనులు చేయించి స్థలాన్ని చదును చేయించారు. రెండు సంవత్సరాల క్రితం హంగు ఆర్భాటాలతో ఐటీ పార్కు కోసం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంఖుస్థాపన భూమి పూజ జరిగింది. మూడు సంవత్సరాల కాలంలో ఇక్కడ దేశ, విదేశాల ఐటీ కంపనీలు వస్తాయని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు లభిస్తాయని నాటి నుండి కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పెద్ద ఎత్తున ప్రచారం కూడ చేశారు. కాని శంఖుస్తాపన చేసి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు అక్కడ ఐటీ పార్కు ఏర్పాటు కాదుకగా పునాది రాయి కూడ వేయకపోవడం విడ్డూరం. ఇక్కడ ఐటీ కంపనీల ఏర్పాటుకు వందలాది కంపనీలు ముందుకు వచ్చాయని, అందులో కొంతమంది ధరఖాస్తు చేసుకున్నారని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీంతో ఇక్కడ పరిసర ప్రాంత భూముల రేట్లు అమాంతం పెరిగాయి. దీనిని ఆసరా చేసుకుని కొంతమంది బడా నేతలు వ్యాపారం కూడ చేసుకున్నారు. పరిసర ప్రాంతంలో ఉన్న సంస్థలు లబ్దిపొందాయి కాని ఐటీ పార్కు ఏర్పాటుకు భూమి పూజ చేసిన స్థలంలో గడ్డి మొలిచి శిలాపలకాలు వెక్కిరిస్తున్నాయి. అప్పట్లో మంత్రి మల్లారెడ్డి చేసిన ప్రచారం చూస్తే ఐటీ పార్కు త్వరలోనె వస్తుందనే విదంగా ఉన్నా, అక్కడ మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి పనులు మొదలు కాకపోవడం విడ్డూరంగా ఉందని, ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారిందనె ప్రచారం సాగుతున్నది. ఈ ప్రాంతంలో ఇప్పట్లో ఐటీ పార్కు ఏర్పడే దాఖలాలు కనిపిస్తలేవని, కొందరి స్వలాభం కోసం ఐటీ పార్కు ఏర్పాటును క్రియెట్ చేసి ఆకాశంలో మేడలు కట్టారనే ఆరోపనలు వెలువెత్తుతున్నాయి. ఉద్యోగాలు వస్తాయనె ఎదురు చూపులు కలగానె మిగిలిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముగిసిన అనంతరం కొత్తగా ఏర్పడే ప్రభుత్వమైనా ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేస్తుందా లేదా అనేది ఎదురు చూడక తప్పదు.



ఐటీ పార్కుకు కేటాయించిన స్థలంలో అప్పట్లో మార్కెట్ యార్డులో ఉన్న గోదాములు (ఫైల్ ఫోటో)

## కెసిఆర్ వరాల జల్లులు కురిపించడంతో సంతోషకరం : ఎంపి రంజిత్‌రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వికారాబాద్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు వరాల జల్లులు కురిపించడం ఎంతో సంతోషంగా ఉందని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కేసీఆర్ మనస్సు ఎంతో ఉప్పొంగి వరాలు కురిపించారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని దళితులకు ఒకే విడతలో దళితబంధు అమలు చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేవారు. కేసీఆర్ మాట అంటే తప్పరని, నియోజకవర్గంలోని దళితులు సైతం కేసీఆర్ మాటను గౌరవించి ఆనంద్ గెలుపునకు వారి అమూల్యమైన ఓటును వేయాలని ఆయన కోరారు. ఎమ్యేల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... సీఎం నోట ఎన్నో వరాలకు సంబంధించిన హామీలు వచ్చాయని, ఇందులో భాగంగా వికారాబాద్‌లో ఐటీ కారిడార్, అనంతగిరి పర్యాటక అభివృద్ధి, పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధిపై హామీలు గుప్పించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలతో పాటు వికారాబాద్‌లో క్రిస్టియన్ జూనియర్ కళాశాల, మోమిన్‌పేట్‌లో మైనార్టీ జూనియర్ కళాశాల, ధారూరు మండలంలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 70 వేల మంది దళిత ఓటర్లు ఉంటారని, తాను గెలుపొందిన వెంటనే ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అమలు చేసి దళితులను ధనికులు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇవన్నీ హామీలు అమలు కావాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ సభకు తరలి వచ్చిన నాయకులకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ అనంత్‌రెడ్డి, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, మేక చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

# రిజర్వు ఈవిఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏర్పాటు : కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాజకీయ ప్రతినిధుల సమక్షంలో రిజర్వువి ర్యాండమైజేషన్ చేసిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, తదితరుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 24, ప్రభాతవార్త

రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు సప్లిమెంటరీ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధుల సమక్షంలో వాటి ర్యాండమైజేషన్ కలెక్టర్ నిర్వహించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రిజర్వు బ్యాలెట్ యూనిట్లు 47, కంట్రోల్ యూనిట్లు 155, వివి ప్యాట్లు 20, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామన్నారు. ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఈవిఎంల తరలింపు పూర్తి జరిగిందన్నారు. పోలింగ్ సందర్బంగ సాంకేతిక సమస్యలు తలెత్తినా కూడ ఓటింగ్‌కు అంతరాయం ఏర్పడకుండ ఉండటానికి అదనపు బ్యాలెట్లు యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు కేటాయించటం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగ రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్లు ర్యాండమైజేషన్ ఆన్‌లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంకు బ్యాలెట్ యూనిట్లు 15, కంట్రోల్ యూనిట్లు 30, మల్కాజ్‌గిరికి సంబంధించి బ్యాలెట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, వివి ప్యాట్లు 10, కూకట్‌పల్లి అసెంబ్లీకి సంబంధించి బ్యాలెట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, కుత్బుల్లాపూర్‌కు సంబంధించి బ్యాలెట్ యూనిట్లు 02, కంట్రోల్ యూనిట్లు 35, ఉప్పల్‌కు సంబంధించి బ్యాలెట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, వివి ప్యాట్లు 10, ర్యాండమైజేషన్ ప్రక్రియలో పూర్తి చేశామని వివరించారు. ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రంకు వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితిలోనూ ఈవిఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయటం కుదరదు అని కలెక్టర్ వివరించారు.

# బిజెపితోనే సుస్థిర, సమర్థవంతమైన పాలన సాధ్యం

- రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి
- తోకల రోడ్‌షోతో జనసంద్రమైన హైదర్షాకోట్ గ్రామం



గండిపేట మండలం హైదర్షాకోట్‌లో సభా వేదికపై నుంచి ప్రసంగిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర, సమర్థవంతమైన పరిపాలన సాధ్యపడుతుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట్ మండల పరిధిలోని హైదర్షాకోట్‌లో పర్మేష్ హోటల్ నుంచి కేంద్రీయ విహార్ వరకు భారీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రోడ్డుపై ఎటు చూసినా బీజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులే కనిపించారు. సభా వేదికపై నుంచి అభిమానులను ఉద్దేశించి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ప్రధాని మోడీ పాలనతో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదిగిందన్నారు. ఏ రంగంలో చూసినా భారతదేశం అగ్రదేశాలకు ధీటైన పోటీనిస్తుందన్నారు. పాకిస్థాన్ ఎక్కడ బాంబులు వేస్తుందోనని భయపడే స్థాయి నుంచి మనం ఎక్కడ దాడి చేస్తామో అని ఆదేశం వణికిపోయే స్థాయికి దేశంను భద్రత పరంగా పటిష్టం చేశారన్నారు. అలాంటి సుస్థిరమైన పాలనను రాజేంద్రనగర్‌లో తీసుకు వచ్చేందుకు బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**రాజేంద్రనగర్‌లో :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లను తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. బుద్వేల్ నుంచి 100.మంది బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు వనం నర్సింహ్మ, మద్దిలేటిలు మాట్లాడుతూ బిజెపి గెలిస్తేనే మా మూడు దశాబ్దాల వర్గీకరణ కల నెరవేరుతుందన్నారు. బిజెపి గెలుపు కోసం రేయింబవళ్లు కష్టపడుతామని, ఇంటింటికి తిరిగి కమలంకు ఓట్లేయిస్తామని పేర్కొన్నారు. ప్రతీ దళిత గడపకు వెళ్లి మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు రావాలంటే బిజెపికి అండగా నిలవాలని కోరుతామని, మాదిగలందరిని చైతన్యవంతులను చేస్తామని ప్రకటించారు. బిజెపితోనే మాదిగల రిజర్వేషన్ల అంశం పరిష్కారమవుతుందన్న ప్రగాడ విశ్వాసం మాదిగల్లో బలంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఆదేశం ఇచ్చినా అందుకు వందశాతం కట్టుబడి మేమంతా పని చేస్తామని, రాజేంద్రనగర్‌లో బిజెపిని గెలిపించుకొని తీరుతామని స్పష్టం చేశారు.



లాలాపేట్‌లో మహిళలతో మాట్లాడుతున్న అభ్యర్థి పద్మారావుగౌడ్

## తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశాను : పద్మారావుగౌడ్

తార్నాక, నవంబర్ 24 ప్రభాతవార్త: తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశానని అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతారని బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన లాలాపేట్‌లో మాట్లాడుతూ లాలాపేట్‌లో రోడ్డు విస్తరణ పనులు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు మున్సిపల్ గ్రౌండ్‌లో మల్టిపర్పస్ హాల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంతో మందికి సీఎంఆర్ఎఫ్, శాదీ ముబారఖ్, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు, దళిత బందు, బీసీ బంధు వచ్చేవిదంగా చూశానని చెప్పారు. ప్రజలు తప్పకుండా బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓట్ ఫ్రమ్ హోమ్‌లో గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు

-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 24(ప్రభాతవార్త) :

రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను కట్టుదిట్టమైన ఏర్పాట్లనడుమ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి తెలిపారు. గత సోమవారం నుండి గురువారం వరకు (ఈ నెల 20, 21, 22, 23వ తేదీలలో) జిల్లాలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఇంటి నుంచి ఓటు స్వీకరించే ప్రక్రియ ద్వారా మొత్తం 1807 అర్హులైన వయోవృద్ధులు, దివ్యంగులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. వారి ఓటును సేకరించేందుకు ప్రత్యేక పోలింగ్ బృందాలు దరఖాస్తు చేసుక్న వారి ఇళ్లకు వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాయని వివరించారు. దివ్యాంగులకు, 80ఏళ్లు పైబడిన వృద్ధులకు, కోవిడ్ పాజిటివ్ ఉన్న వారికి భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, జిల్లాలోని 8 శాసనసభ నియోజకవర్గాల పరిదిలోని ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు సమ్మతి తెలుపుతూ 1988 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారికోసం ప్రత్యేక ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరిస్తున్నామని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్డ్ వివరాలు పోటిచేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్‌లు సైతం బృందాల వెంట ఓటరు ఇంటి వద్దకు వచ్చి పరిశీలించారని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకున్న వారు తాము ఏ అభ్యర్థికి ఓటు వేశామనే విషయాన్ని గోప్యంగా ఉంచుతూ, స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారని గోప్యతను పాటిస్తూ నచ్చిన అభ్యర్థికి ఓటు వేశారని కలెక్టర్ తెలిపారు. పూర్తి గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసి, బ్యాలెట్ పత్రాలలో ప్రిసైడింగ్ అధికా, అసిస్టెంట్ అధికారి ప్రిసైడింగ్ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన బృందాలు వెళ్లి ఓటర్ల నుంచి స్వీకరించాయని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ జరిపించామని అన్నారు.

## కార్తీక సమారాధన

చిక్కడపల్లి, నవంబరు 24ప్రభాతవార్త: ముషీరాబాద్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం 25న గాంధీనగర్ ఎస్‌బిఐ కాలనీ శ్రీకంచికామకోటి పీఠం, హరిహర క్షేత్రం ఆవరణలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు జి.నిర్మలాదేవి, సభ్యులు ఎస్.రామకృష్ణ, ఓరుగంటి మోహన్‌రావు, కరణం సురేశ్, కె.నారాయణరావు, చిరువోలు మురళీకృష్ణ, వంగల వెంకటేశ్, చిరుబోలు లలితకుమారి, ఆకెళ్ళ రవికుమార్, చావలి విశ్వేశ్వరరావు, అయ్యగారి రామకృష్ణ వివరించారు. ఆకెళ్ళ రాఘవేంద్ర అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మాజీమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, రిటైర్డ్ డిఎఫ్‌ఓ సురేశ్‌చంద్ర, రిటైర్డ్ ఏసీపీ చంద్రమౌళి, ద్రోణంరాజు రవికుమార్, సిఎల్.నరసింహారావు, అన్నదానం సత్యనారాయణమూర్తి, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్, రంగావఝల రాధాకృష్ణ, బిఎస్ఎస్ఎస్ ముషీరాబాద్ అధ్యక్షుడు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లలితాపారాయణం, భక్తి సంగీత విభావరి ఉంటుందన్నారు.

# అగ్రికల్చర్, ఐటి రంగాలను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన కెసిఆర్

శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త : ఓవైపు అగ్రికల్చర్, మరోవైపు ఐటి రంగాన్ని సమాంతరంగా అభివృద్ధి చేసిన విలక్షణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగం, ఐటి రంగంలో నేడు తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు కాలనీలు, బస్తీలు, కుల సంఘాల సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాలక్రిష్ణ నగర్, రామారావు నగర్, పాపారాయుడు కాలనీ వాసులతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి అరెకపూడి గాంధీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో స్థానిక కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆత్మీయ సమావేశంలో గాంధీ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి సోమవంశ సారా క్షత్రియ సంఘం సభ్యులతో బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్మీయ సమావేశం నిర్వహించగా, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు అరెకపూడి గాంధీకి అందజేస్తామంటూ తీర్మానం చేసి, తీర్మాణ ప్రతిని గాంధీకి అందజేశారు. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీలకు చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆరెకపూడి గాంధీ పార్టీలో చేరిన వారికి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు వ్యవసాయం లేదా వ్యవసాయేతర రంగాల్లో తమ ముద్రను చూపించే వారని, కానీ అటు వ్యవసాయ రంగాన్ని, ఇటు ఐటి రంగాన్ని ఒకేసారి దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఘతన కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిటిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మద్దూరి సాయి తులసి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వివేకానంద

పేట్ బషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో భాగంగా 129 సూరారం డివిజన్‌లోని పలు కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో టిటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి సాయి తులసి తన పదవికి రాజీనామా చేసి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి మద్దతు ఉంటే మన ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జి.హేమలత సురేష్‌రెడ్డి, ఫిషరీస్ కో ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, సీనియర్ నాయకులు ఎంఎస్.వాసు, వారాల వినోద్, కల్పన, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి సొసైటీ వాసుల మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి గార్డెన్ సొసైటీ అపార్ట్‌మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్నాశివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, సురేందర్‌రెడ్డి, శిరాజ్ హాజియాని గార్డెన్ హౌసింగ్ సొసైటీ కన్వీనర్, కరీం అజనీ ప్రెసిడెంట్ కౌన్సిల్ ఫర్ సెకబాద్, అమీన్ రౌజానీ కో కన్వీనర్ జిహెచ్ఎస్, హుస్సేన్ మర్చంట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలతో పాటు 2000 మంది అపార్ట్‌మెంట్ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయూలో 205 మందికి నేత్ర పరీక్షలు




ఏయూలో జరిగిన నేత్ర వైద్య శిబిరంలో పాల్గొన్న డీన్ వసుధబక్షి తదితరులు

ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో 205 మందికి నేత్ర పరీక్షలు జరిపారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవం సందర్భంగా ఫార్మసీ విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సహకారంతో జూబ్లీ హిల్స్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహి ంచారు. ఈసందర్భంగా 205 మంది బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసి కంటి ఆరోగ్యంపై సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధబక్షి, ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విభాగం సమన్వయకర్త డాక్టర్ జి.బాబాశంకర్, ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమ పథకాలు సాధ్యం

### ఈవీఎం ఓటింగ్‌పై అవగాహన



ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త: మేడ్చల్ ఎమ్మెల్యేగా వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపిస్తే ప్రజాసంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయని ఘణాపూర్ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పంచాయతీ పరిధిలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఘణాపూర్, వినాయకనగర్, పవర్‌గ్రిడ్, ఇందిరానగర్‌లలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. డమ్మి ఈవీఎం ఓటర్ల వద్దకు తీసుకువెళ్లి ఓటు వేసే విధానంపై తెలియజేశారు. మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా చేసిన మల్లారెడ్డి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఈసారి బీసీ వర్గానికి చెందిన వజ్రేశ్‌యాదవ్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్, బోనకుర్తి హనుమంతు, అభిషేక్, మనోజ్, శివ, అభిలాష్, అక్షయ్, వికాస్, అఖిల్, గణేశ్, కిరణ్, సుమంత్‌రెడ్డి, సాయికిరణ్, దినేష్, అభిషేక్, గణేశ్, శ్రీకర్‌రెడ్డి, చాణక్య, మణిచరణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

## చాంద్రాయణగుట్ట నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి పోటీ



ఎంఐఎం - అక్బరుద్దీన్ ఓవైసీ



బిఆర్ఎస్ - ముప్పిడి సీతారాంరెడ్డి



కాంగ్రెస్ - బోయ నగేష్ (నరేష్)



బిఎస్‌పి - మూల రామ్‌చరణ్ దాస్

చార్మినార్, నవంబరు 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్దులుగా ఏఐఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ, బిజెపి అభ్యర్థిగా కౌడీ మహేందర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోయ నగేష్ (నరేష్), బిఆర్ఎస్ అభ్యర్థిగా ముప్పిడి సీతారాంరెడ్డి, బిఎస్పీ అభ్యర్థిగా మూల రామ్ చరణ్‌దాస్‌తో పాటు పలువురు బరిలో ఉన్నారు. పోలింగ్ గడువు సమీపిస్తుండటంతో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీల అభ్యర్దులు తమ విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జంగమ్మెట్, రియాసత్‌నగర్, లలితాబాగ్, కంచన్‌బాగ్ ,బార్కస్, చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ డివిజన్లలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్దులు విజయం సాధించారు. నియోజకవర్గంలో 337815 మంది ఓటర్లు ఉండగా వారిలో 168945 మంది పురుషులు, 168838 మంది మహిళలు, 32 మంది ఇతరులు ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్ధిగా పోటీ చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిజెపి అభ్యర్ధి సయ్యద్ షెహజాదిపై 80264 మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఎంఐఎం అభ్యర్ధి అక్బరుద్దీన్ ఓవైసీకి 95341 ఓట్లు లభించగా, బిజెపి అభ్యర్ధి షెహజాది సయ్యద్‌కు 15078 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ధి ముప్పిడి సీతారాంరెడ్డికి 14227 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్ధి ఈసా బిన్ మిశ్రికు 13110 ఓట్లు లభించాయి. ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుల అసదుద్దీన్ ఓవైసీ సోదరుడైన అక్బరుద్దీన్ ఓవైసీ 1999 నుంచి 2018 ఎన్నికలు వరకు వరుసుగా ఐదు సార్లు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర శాసన సభ పక్ష నాయకులుగా కొనసాగిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి ఏఐఎంఐఎం తరుపున బరిలో ఉన్నారు. కాగా బిజెపి మొదట సీనియర్ బిజెపి నాయకులు ఊరడి సత్యనారాయణ ముదిరాజ్‌ను చాంద్రాయణగుట్ట బిజెపి అభ్యర్ధిగా ప్రకటించింది. అనారోగ్యం కారణంగా ఆయన పోటీ చేయ లేదు. 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో జంగమ్మెట్ డివిజన్ నుంచి బిజెపి అభ్యర్ధిగా పోటీ చేసిన సీనియర్ బిజెపి నాయకులు కౌడీ మహేందర్‌ను ఎన్నికల బరిలోకి పార్టీ అధిష్టానం దింపింది. పాతబస్తీ శివాజీనగర్ బిసి సామాజిక వర్గానికి చెందిన బోయ నగేష్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగిన బోయ నగేష్ 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉప్పుగూడ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేశారు. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి నప్పటి నుంచి పార్టీలో కొనసాగుతున్న పాతబస్తీ కందికల్‌గేట్ ప్రాంతానికి చెందిన నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ముప్పిడి సీతారాంరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్నారు. 2014, 2018 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ముప్పిడి సీతారాంరెడ్డి 2023 ఎన్నికల్లో మూడవ సారి చాంద్రాయణగుట్టు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ తరుపున బరిలో ఉన్నారు. పాతబస్తీ సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన, తెలంగాణ అంబేద్కర్ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మూల రాంచరణ్ దాస్ బిఎస్పీ పార్టీ అభ్యర్థిగా మొదటి సారి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు ఏఐఎంఐఎం, రెండు సార్లు ఇండిపెండెంట్లు, (ఎంఐఎం బలపరిచిన) ఒక సారి ఎంబిటి పార్టీల అభ్యర్దులు గెలిచారు. ప్రస్తుత ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఐదు సార్లు, అమానుల్లాఖాన్ ఎంబిటి, ఎంఐఎం తరుపున ఒక్కొక్కసారి, ఇండిపెండెట్‌గా (ఎంఐఎం బలపరిచిన) రెండ్లుసార్లు గెలు పొందారు. ఎన్నికల ప్రచారానికి సమయం దగ్గర పడుతుండటంతో ఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలు నియోజకవర్గంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేయటంతో వాతావారణం వేడెక్కింది. అభ్యర్దులు తమ విజయం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఎంఐఎంకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ప్రతీ ఎన్నిక ల్లో కంచుకోటగా నిలుస్తున్నది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో నుంచి 2018 వరకు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారి వివరాలు పైన.

| | | |
|---|---|---|
| 2018 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2014 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2009 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2004 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1999 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1994 | అమానుల్లాఖాన్ | ఎంబిటి |
| 1989 | అమానుల్లాఖాన్ | ఏఐఎంఐఎం |
| 1985 | అమానుల్లా ఖాన్ | ఇండిపెండిట్ |
| 1983 | అమానుల్లాఖాన్ | ఇండిపెండిట్ |
| 1978 | అమానుల్లాఖాన్ | ఇండిపెండింట్ |

## ఓటమి భయంతోనే తమ కార్యకర్తలపైన దాడులు: కోట నీలిమ

బేగంపేట నవంబరు 24,ప్రభాతవార్త : ఓటమి భయంతోనే బీ ఆర్ ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని, తాము ఎవరికీ భయపడేది లేదని, కార్యకర్తలకు అండగా నిలబడతామని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి డాక్టర్ కోట నీలిమ అన్నారు. శుక్రవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ మసీదు వద్ద తమ ప్రచారాన్ని అడ్డుకుని తమపై దాడులకు దిగారని, అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బేగంపేట పోలీస్‌స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసామన్నారు. అందరి అనురాగం, ఆప్యాయతలు గెల్చుకుని సనత్‌నగర్ నుంచి తప్పకుండా తాము గెలుస్తాననే ధీమాను ఆమె వ్యక్తం చేసారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్ ప్రాంతాలలో చైర్ పర్సన్ రేఖ యాదగిరి, ఖానాపూర్‌లో మాజీ సర్పంచ్‌లు మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సిహ్మలు, నార్సింగిలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మంచిరేవులలో ప్రవీణ్ యాదవ్, పి.రమేష్, కోకాపేట్‌లో శివారెడ్డి, గండిపేటలో సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్‌లు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్, ప్రశాంత్ యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అశోక్ ఆయదవ్ తన ప్రచారంలో భాగంగా మమ్ములను వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో విమర్శించారని, వెంటనే ఆయన బేషరుతుగా మాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా విమర్శలు చేయడం, తమ పార్టీకే ఓట్లు వేయాలని కోరాలని, ఇలా వ్యక్తిగతంగా, అసభ్య పదజాలంతో విమర్శించడం సిగ్గుచేటని, ఇలాంటి నేతలకు గండిపేట ప్రజలు ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

# దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023

చిక్కడపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త: దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023 కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు జేఏసీ అధినేత, ప్రముఖ న్యాయవాది ఎస్.నాగేందర్ వివరించారు. శుక్రవారం చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 26న నగరంలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ న్యాయవాది, రచయిత డాక్టర్ హెచ్‌సి.ఉపాధ్యాయ్, సీనియర్ న్యాయవాదులు గుర్రం సత్యనారాయణ యాదవ్, సి.మల్లేశ్వరరావు, డబ్ల్యుబి.శ్రీనివాస్, హైకోర్టు బార్‌కౌన్సిల్ పూర్వ ప్రధాన కార్యదర్శి టి.కె.శ్రీధర్, తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ సాయి చక్రవర్తి, పూర్వ గవర్నమెంట్ ప్లీడర్ కె.బాలకృష్ణ పాల్గొంటారన్నారు.

## ఆరు గ్యారంటీలతో పేదలకు న్యాయం

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి**




గునగల్ గ్రామంలో వర్షంలో సైతం ప్రచారంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం నవంబరు24,ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలతో పేదలకు తగిన న్యాయం జరుగుతుందని అధికారం లోకి వచ్చిన వంద రోజులలో వాటిని అమలు చేస్తామని ఇబ్రహీం పట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం యాచారం మండలంలోని గున్‌గల్, గడ్డమల్లయ్యగూడ గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి రోడ్ షోలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమౌతుందని, బడుగు ,బలహీనవర్గాలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రంలో చేసిందేమి లేదని విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ్మా, మాజీ ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతిశ్రీనివాస్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు పడకంటీ శేఖర్, జాంగీర్, అరవింద్ నాయక్, బుచ్చిరెడ్డి, మచ్చ లక్ష్మణ్, లిక్కి రాజిరెడ్డి, పాల్గొన్నారు.

## జోరందుకుంటున్న ప్రచారాలు



**ఆదిభట్ల నవంబరు24,ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో గల వివిధ గ్రామాల్లో గడపగడప ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. ఎన్నికల తేది దగ్గర పడుతున్న సందర్భంగా యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. నవంబరు25వ తేదిన రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడైన రేవంత్ రెడ్డి తుర్కయంజాల్ నుండి రోడ్ షో నిర్వహిస్తుండడంతో కాంగ్రెస్ కార్యకర్తలు దగ్గరుండి కార్యక్రమాన్ని సజావుగా సాగేలా చూస్తున్నారు. ఈ కార్యక్ర మానికి అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా సీనియర్ కార్యకర్తలు, కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మస్కు రమేష్



కాంగ్రెస్ పార్టీలో చేరిన మస్కు రమేష్‌ను సన్మానిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం నవంబరు24,ప్రభాతవార్త :**
పార్టీ విధివిధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విద్యావంతుడు మస్కు రమేష్ తెలిపారు. గురువారం మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ బిచ్చ నాయక్, మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మస్కు రమేష్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ విధివిదానాలు తనకు నచ్చకపోవడంతో పార్టీ మారుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో ఉన్న నాయకులు పనితీరు కూడా నచ్చడం లేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని సంక్షేమ పథకాలు మళ్లీ రావాలంటే నిరుపేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీలోతనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.

## ముమ్మరంగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**మొయినాబాద్, నవంబర్ 24 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజులే గడువు ఉండడంతో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇంటంటికి, వాడ వాడలకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలనే ప్రచారాన్ని వేగవంతం చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే, చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారంలో దూసుకుపోతున్నారు. మొయినాబాద్ మండల కేంద్రం మొయినాబాద్, హిమాయత్‌నగర్, చిలుకూరు, సురంగల్, శ్రీరాంనగర్, కనకమామిడి, చిన్న మంగళారం, అజీజ్‌నగర్, బాకారం, ఆమ్డాపూర్, పెద్ద మంగళారం, రెడ్డిపల్లి, తోలుకట్ట, నక్కలపల్లి, ముర్తుజాగూడ, తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈసారి కూడా బిఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరియాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఏఎం రవూఫ్, డైరక్టర్లు రాజు గౌడ్, రాము, భిక్షపతిగౌడ్, సర్పంచులు శ్రీనివాస్, రాఘవరెడ్డి, రవళీ, స్వరూప, ఎంపిటిసిలు మల్లేష్, ప్రభావతి, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, బిఆర్ఎస్ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, యువత మండల అధ్యక్షుడు పరమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముజ్జు, నాయకులు చాకలి అరవింద్, మల్లారెడ్డి, శ్రీశైలం, దర్గ రాజు, సురేష్ యాదవ్, తిరుపతిరెడ్డి, నర్సింహ, పాల్గొన్నారు.




చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం హోరెత్తిస్తున్న బిఆర్ఎస్ నేతలు

# పల్లె ప్రజలకు చేరువవుతున్న కమలం పువ్వు..

**-చేవెళ్లలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం**



గోల్లపల్లిలో ప్రజలతో కలిసి ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం

**చేవెళ్ళ, నవంబర్ 24, ప్రభాతవార్త**
చేవెళ్లలోని పల్లె ప్రజలకు కమలం పువ్వు చేరువౌతుందన్న ముచ్చట్లు బలంగా వినిపిస్తున్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలో చాపకిం నీరులా భారతీయ జనతా పార్టీ విస్తరిస్తుంది. చేవెళ్ల నియోజకవర్గంలో బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం ప్రచారంలో తూసుకుపోతున్నారు. తనకు గల రాజకీయ అనుభవంతో ప్రచారంతో పాటు లాబియింగ్ చేస్తూ ప్రత్యర్థులను ఇరుకున పెట్టె వ్యూహాలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గరౌతున్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌లక దీటుగా వ్యూహ ప్రతి వ్యూహల తో ప్రత్యర్దులకు దడ పుట్టిన్నారు. బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం రాజకీయ అనుభవంతో టికెట్‌ను సాదించి చాపకింద నీరులా నియోజకవర్గంలో తనంటూ ముద్రను వెసుకుంటున్నారు. ఓటర్లను తనవైపు తిప్పుకునే దిశగా అడుగుటు వెస్తు, ప్రతి ఒక్కరికి పలుకరిస్తూ అప్యాయంగా అల్లుకుపోతున్నారు. శుక్రవారం చేవెళ్ల మండలం ఇబ్రహింపల్లి, ఊరెళ్ల, దామరిగిద్ద, మీర్జాగూడ, బస్తేపూర్, అంతారం, ధర్మసాగర్, గొల్లపల్లి, ఎనికెపల్లి, ఈర్లపల్లి, గోల్లగూడ, కమ్మెట గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం మాట్లాడుతూ చేవెళ్లలో బిజెపి జెండాను ఎగురవెస్తామని, బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చేప్పామని చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే, బిజెపి అభ్యర్ది కెఎస్ రత్నం అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మడంలేదని, రానున్న ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టనున్నారన్నారు. ప్రదాన మంత్రి నరేంద్రమోడీ అద్వర్యంలో దేశం అభివృద్ది దిశగా పయనిస్తుందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ది చేందిందన్నారు. తెలంగాణలో కుటుంబ పాలనతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటంబ పాలన, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యకుటంబ పాలన సాగుతుందని, కుటుంబ పాలనకు చమరగీతం పాడాలన్నారు. చేవెళ్లలో కుటంబ పాలనకు చవర గీతం పాడాలన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అవినితి అక్రమాలను అధికారంలోకి రాగానే భయట పెడుతామన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఇక్కరెడ్డగూడ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, పత్తి సత్యనారాయణ, అత్తెల్లి మదుసూదన్‌రెడ్డి, ఇంద్రాసే నారెడ్డి, శర్వలింగం, అల్లాడ అభిషేర్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, సాములయ్య, సాలే మానిక్యం, గుడిపల్లి రితిష్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్‌కు అధికారమిస్తే ప్రజల జీవితాల్లో అంధకారం

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే ప్రజల జీవితాల్లో అంధకారమే మిగులుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నరేడ్లగూడ, కుమ్మరిగూడ, పోలారం, పోతుగల్, లక్ష్మారావుగూడ, వెంకమ్మగూడ, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, ఏట్లఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలకు మోసపోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ 3వ సారి ముఖ్యమంత్రి అయి హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తారన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో లేని దళితబంధు, బీసీబంధు వంటి సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశామన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధికారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు దేశమోళ్ల ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్లు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్, సర్పంచులు కేతన, మంగమ్మ, ఇస్మత్‌బేగం, అనిత, శ్రీనివాస్‌గౌడ్, రాములు, శకుంతల, నాయకులు రాజేందర్‌రెడ్డి, రమేష్ యాదవ్, విశ్వం, యాదిరెడ్డి, సంజీవరెడ్డి, పాండు, సంజీవ ఉన్నారు.

# బీఆర్ఎస్ దౌర్జన్య కాండను అంతం చేద్దాం

**- కాంగ్రెస్ నాయకులు మురళీకృష్ణగౌడ్**



సమావేశంలో మట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**తాండూరు, నవంబరు 24, ప్రభాతవార్త :**
తాండూరులో కొనసాగుతున్న బీఆర్ఎస్ దౌర్జన్య కాండను అంతం చేయాలని, తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తరిమికొడదామని కాంగ్రెస్ నాయకులు, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ అన్నారు. తాండూరు ప్రాంతానికి స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు. ఆచరణకు పనికిరాని జీఓలను చూపిస్తూ తాండూరు ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం తాండూరులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మురళీగౌడ్ మాట్లాడుతూ.. గత 30ఏళ్లుగా చేయని అభివృద్ధి రెండేళ్లలో చేశామంటూ సంకలుగుద్దుకుంటున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసుఅని అన్నారు. గత పాలకుల హయాంలోనే తాండూరు ప్రాంతానికి అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఒరగబెట్టిందేమి లేదన్నారు. సిమెంట్ కర్మాగారాలలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి ఐదేళ్లగడిచినా ఒక్కరికూడా ఉద్యోగం కలించలేదని.. కర్మాగారంలో పనిచేస్తున్న స్థానికులైన ఉద్యోగులనే తొలగించివేశారని అన్నారు. బీసీలను మభ్య పెట్టేందుకు బీసీ సమీకృత భవనానిక రెండెకరాల స్థలం కేటాయించామని. భవన నిర్మాణానికి రూ. 2కోట్ల నిధులు కేటాయించామని చెప్తున్న ఎమ్మెల్యే స్థలం ఎక్కడ కేటాయించారో చూపించాలని అన్నారు. ఆచరణకు రాని హామీలు.. అడ్డమైన జీఓల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నరని విమర్శించారు. ప్రజాప్రతినిధులు ఎవరైనా తాండూరుకు వస్తే వారికి కూర్చోవడానికి అతిథి గృహం కూడా నిర్మించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందని అన్నారు. వైద్యుల కోసం (ఐఎంఏ)కు 1200గంజాల స్థలం కేటాయిస్తున్నామని హామీ ఇచ్చారని.. కానీ ఇంత వరకు అందుకు సబంధించిన పత్రాలను ఇవ్వలేదని అన్నారు. ఈ విషయాన్ని వైద్యులు గుర్తించాలన్నారు. తాండూరులో రోహిత్‌రెడ్డి చేస్తున్న అరాచకాలకు ప్రజలే బుద్ది చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాకేష్ మహారాజ్, నరేందర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# 27 లోపు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి**




వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:**
పోలింగ్ కేంద్రాల్లో 27 లోపు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం పోలింగ్ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై నియోజకవర్గ, మండల పర్యవేక్షణ, పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతో పాటు లైటింగ్, ఫ్యాన్, ర్యాంప్, రెగ్యులర్ నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్, త్రాగునీరు, టెంటు, ఫర్నిచర్ 27వ తేదీ లోపు సమకూర్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా పోలింగ్ స్టేషన్ నుంచి మొదలుకొని జిల్లా స్థాయి ఎన్నికల అధికారి వరకు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండల, నియోజకవర్గ పర్యవేక్షణ బృందాలతో పాటు పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 28 సాయంత్రం 5 గంటల లోపు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారాలను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రచార కార్యక్రమాలు ముగిసిన అనంతరం హోటల్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లను తనిఖీ చేసి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను గుర్తించి నియోజకవర్గానికి నుంచి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో గల చెక్ పోస్ట్‌ల వద్ద సిబ్బంది కొరత లేకుండా పకడ్బందీగా నిఘా ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు డబ్బు, మద్యం, బహుమతుల పంపకాల విషయంలో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. 29న ఈవీఎం, వివి ప్యాట్స్ పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రిని తీసుకువెళ్లిన సిబ్బంది తమ పోలింగ్ కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల ఓట్ల వివరాలను చూసుకోవాలని, ప్రతి సమాచారాన్ని రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 30 తేదీన నిర్వహించే పోలింగ్ విధులకు సిబ్బంది ఉదయం 5 గంటల లోపు కేంద్రంలో ఉండాలని కలెక్టర్ తెలిపారు. 6 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టి 30 నిమిషాల్లో పూర్తి చేయాలన్నారు. మాక్ పోలింగ్ అనంతరం సి.ఆర్.సి( క్లోజ్ రిజల్ట్ క్లియర్ ) చేయాలని కలెక్టర్ తెలిపారు. సీయు లో మెమోరీ డిలీట్ చేయడంతో పాటు వివి ప్యాట్ లోని స్లిప్పులను తీసివేసి బ్లాక్ కవర్లో సీల్ చేసే ప్రక్రియను ఉదయం 7 గంటల లోపు పూర్తి చేసి మాక్ పోల్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 7 గంటలకు ఖచ్చితంగా పోలింగ్ మొదలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం ఆవరణలోకి సాయంత్రం 5 గంటల్లోపు వచ్చిన ఓటర్లకు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియపై రెండు గంటలకు ఒక సారి పోలింగ్ శాతం సమాచారాన్ని అందజేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పోలింగ్ రోజున ఈవీఎం సమస్యలు, టెండర్, ఛాలెంజ్ ఓట్‌లు, శాంతి భద్రత ల సమస్యలపై ఫోన్ ద్వారా సమాచారం సంబంధిత అధికారులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డిపిఓ తరుణ్ కుమార్, పంచాయత్ రాజ్ ఇఇ ఉమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవం.. గంగమ్మతల్లి కళ్యాణం



ఎదులాబాద్‌లో గంగమ్మతల్లి కళ్యాణం నిర్వహిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శుక్రవారం గంగమ్మతల్లి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామం సమీపంలోని మూసీనది ఒడ్డున చిన్న గంగమ్మతల్లి దేవాలయం 3వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర భంగా అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య గంగమ్మతల్లి కళ్యాణం జరిపారు. గంగపుత్రులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయగా తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పూస యాదగిరి, కార్యదర్శి పూస నర్సింగ్‌రావు, చిన్నముత్తయ్య, బాలయ్య, రాచకట్ల నర్సింహ్మా, బాలనర్సింహ్మా, శ్రీనివాస్, మెట్టు రమేశ్, జంగయ్య, నరసింహా (ఎల్‌ఐసీ), బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


**Format C-1**
*(for candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases
*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate: SHRI B MANOHAR REDDY S/O LATE.B.BALKISHTA REDDY H.NO: 2-2-162/A, SHANTHI NAGAR, TANDUR TOWN, VIKARABAD DIST
Name of political party: INDIAN NATIONAL CONGRESS
Name of Election: LEGISLATIVE ASSEMBLY – 2023
Name of the State TELANGANA
*Name of Constituency: 56-TANDUR ASSEMBLY CONSTITUENCY

I B MANOHAR REDDY (name of candidate), a candidate for the above mentioned election declarefor public information the following details about my criminal antecedents:

TABLE

| | | | | |
|---|---|---|---|---|
| (a) | Case No. | NIL | NIL | NIL |
| (b) | Name of the Court | NIL | NIL | NIL |
| (c) | Sections or Acts/Codes involved (give no. of the section e.g. Section of IPC, etc.). | NIL | NIL | NIL |
| (d) | Brief description of offence for which convicted | NIL | NIL | NIL |
| (e) | Dates of orders of conviction | NIL | NIL | NIL |
| (f) | Punishment imposed | NIL | NIL | NIL |
| (g) | Whether any appeal has been filed against conviction order (Mention YES or NO) | NO | NO | NO |
| (h) | If answer to (g)above is YES, give details and present status of appeal | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

(6A) I have given full and up-to-date information to my political party about all pending criminal cases against me and about all cases of conviction as given in paragraphs (5) and (6)

(candidates to whom this item is not applicable should clearly write NOT APPLICABLE IN VIEW OF ENTRIES 5(I) AND 6 (I), above.

Sd- B MANOHAR REDDY,56 – TANDUR Candidate.



**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**
Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
*Name of Constituency: **83 - KALWAKURTHY**
**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w. 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.


## దేవరయాంజాల్‌లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ స్థిర ప్రతిష్ట

**-నూతన ఆలయంలో..ప్రత్యేక పూజలు**
**-26న అమ్మవారి కల్యాణం, బోనాల ఊరేగింపు**



.దేవరయాంజాల్‌లో నూతనంగ నిర్మించిన శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో యంత్ర, అమ్మవారి విగ్రహా ప్రతిష్ట, ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి విగ్రహా స్థిర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగ జరిగింది. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ వారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఘనంగ జరిగింది. ఈ నెల 22నుంచి 26వ తేదీ వరకు అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని దేవరయాంజాల్ గౌడసంఘం సభ్యులు, ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి చేసి అలంకరణలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహా ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో 24న శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి యంత్ర విగ్రహా ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం, యజ్ఞ హోమం, బలిపూజ, హారతి, మంత్రపుష్పం, రుత్విక్ సన్మానం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలు జరిగాయి. 25న ఉదయం 10గంటలకు పుట్టమన్ను, లద్దికాడి, గంగతెప్ప సాయంత్రం 5గంటలకు జరుగుతుందన్నారు. గౌడసంఘం సభ్యులు శ్రీపెద్ద పోచమ్మ, శ్రీమహంకాళి అమ్మవార్లకు బోనాలు సమర్పించటం జరుగుతుందన్నారు. 26న (ఆదివారం) ఉదయం 9గంటలకు శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం, సాయంత్రం 5గంటలకు శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించటం జరుగుతుందన్నారు. ఆ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ జెండా నుంచి బోనాల ఊరేగింపు కార్యక్రమం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు కొనసాగుతుందని గౌడసంఘం సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు గమనించాలని గౌడ సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం దేవరయాంజాల్‌లోని శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి యంత్ర, విగ్రహా ప్రతిష్ట సందర్భంగ మంత్రి మల్లారెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, ఇ.ఉమశ్రీనివాస్, కె.నర్సింగ్‌రావు, యాదమ్మనర్సింగ్, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, బి.చంద్రశేఖర్‌యాదవ్, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు కె.బోజేశ్వర్‌రావు, ఇ.శ్రీనివాస్, మేడ్చల్ ఎఎంసి మాజీ చైర్మన్ వి.సునీత, అల్వాల్ సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ రఘువీర్‌గౌడ్, పలువురు గౌడసంఘం సభ్యులు, భక్తులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగ శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టల సందర్భంగ అలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, పలువురు యువకులు, భక్తులు పూజలో పాల్గొన్నారు. అదే విధంగ తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు, యువకులు, గ్రామానికి చెందిన పలు సంఘాల నాయకులు, భక్తులు కూడ పాల్గొన్నారు.

## కెసిఆర్ టోపీ పెట్టకుండానే అబద్ధాలు చెప్పిండు..

### -మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్



గిరిగెట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతు్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ టోపీ పెట్టుకుంటేనే అబద్దాలు మాట్లాడతాడని అనుకున్నానీ, వికారాబాద్ వచ్చినప్పుడు టోపీ పెట్టకుండానే అన్ని పచ్చి అబద్దాలు మాట్లాడడని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి, మున్సిపల్ పరిధిలోని గిరిగెట్‌పల్లి, వెంకటాపూర్ తాండలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్ కుమార్ రాకను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మట్లాడుతూ, కేసీఆర్ ఓట్ల కోసం వచ్చిన ప్రతిసారి చెప్పిన అబద్ధాలే మళ్ళీ చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని, కాంగ్రెస్ మాత్రం చెప్పిందే చేస్తున్నదని..చేసేదే చెప్తుందని అన్నారు. ప్రజలందరూ తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీల పథకాలను గడపగడపకు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గ్రామ గ్రామన బ్రహ్మరథం పడుతున్నారని, ఎన్నికల్లో వికారాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో అభివృద్ధికి నోచుకోలేదని, శిలాఫలకాలు తప్ప అబివృద్ధి కనిపించడం లేదని మండిపడ్డారు. 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రోడ్ల ం పట్టించుకోలేదని, ఎమ్మెల్యే ఆనంద్ ఒక కొత్త రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. వికారాబాద్ ప్రజలకు ఎంపీ రంజిత్‌రెడ్డి డబ్బులు ఇస్తే లొంగరని, నిజాయితీగా ఉండే కాంగ్రెస్ పార్టీని మాత్రమే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినైన తనను భారీ మెజార్టీలో గెలిపించాలని ఆయన కోరారు. అధికారంలో వచ్చిన వెంటనే 6గ్యారెంటీ లను తప్పక అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, బంట్వారం జడ్పీటీసీ సంతోష, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నాయకులు ఎస్. రాంచెంద్రారెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే ఆనంద్



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం గ్రామప్రజలు

**మర్పల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వికారాబాద్ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ అన్నారు మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామంలో శుక్రవారం ఆయన ఎనికల ప్రచారం నిర్వహించారు. ప్రజల అబివృద్ధి కోసం దేశంలో ఎక్కడ లేనివిదంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మీర్ఎస్ ప్రభుత్వానికిదక్కుతుందన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు గత పది సంవత్సరాలక్రితం ప్రజల జీవన విదానం ఎలా ఉండేదని మంచినీరు,విద్యుత్,సంక్షేమ పథకాలు ఉండేవి ప్రస్తుతం ఉలా ఉన్నాయని వాటిపై చర్చ జరుగాలని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.నాయకుల మార్పు ముక్యం కాదని ప్రజలే నాయకులని ప్రజలు లేనిది నాయకుడు కాదని ప్రజలఓటే అన్ని మార్పులకు కారణమవుతుందని అన్నారు.ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిచించాలని కోరారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తె రాష్ట్రం అంధకారం అవుతుందని 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరుగని అభీవృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగందనిఅన్నారు.ఎమ్మెల్యేకు నాయకులు గ్రామ ప్రజలు ఘణ స్వాగతం పలికారు ఈసమావేశంలో జడ్పిటీసి మధుకర్,ఎంపీటీసి,బట్టు లలిత రమేష్, మొహన్‌రెడ్డి, పార్టీ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి , ప్రభాకర్‌గుప్త,నాయబ్‌గౌడ్ మదు ,రాచన్న, పలువురు నాయకులు ,సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గోన్నారు.

## అందరూ గర్వించేలా తాండూరును అభివృద్ధి చేస్తాం

### - కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి



మనోహర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న సంఘం ప్రతినిధులు.

**తాండూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూరులో ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో నియోజకవర్గంలోని ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు తాండూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండే భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ముదిరాజ్‌లు వేసిన వేషధారణ, కళాకారుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకుంది. అనంతరం పట్టణంలోని కోడంగల్ రోడ్డు మార్గంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సారి ఆశీర్వదించి గెలిపిస్తే తాండూరు ప్రాంతాన్ని అందరు గర్వించేలా అబివృద్ధి చేసిచూపిస్తామని తెలిపారు. తాండూరులో తిష్టవేసిన ప్రమాదకర శక్తులను ఓటు అనే ఆయుదంతో బుద్ధి చెప్పి తరిమికొట్టాలని అన్నారు. రాబోయే ప్రమాదాలను అరికట్టే శక్తి ముదిరాజ్‌ల చేతిలోనే ఉందన్నారు. తాండూరులో బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేస్తానని హామి ఇచ్చారు. తాండూరు ప్రాంతంలో సుమారు 10వేల మంది యువతీ, యువకులకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. నాగరిక సమాజానికి కావలసిన అన్ని వసతుల కల్పనే లక్ష్యంగా పాలన చేస్తానని తెలిపారు. ఎన్నికల సందర్బంగా ముదిరాజ్‌లు స్వచ్ఛందంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నాయకుల్లో మరింత జోష్ నెలకొంది. మరోవైపు తాండూరు నియోజకవర్గ పరిధిలో వివిద మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమర్, ఉత్తంచంద్, రాకేష్ మహారాజ్, నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, వివిద మండలాల సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దొరల పాలనకు చరమగీతం పాడాలి

### -కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్

**షాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌లతో కలిసి మండలంలో బొబ్బిలిగామ, ఊబగుంట, కొమరబండ, గొళ్లూర్‌గూడ, ముద్దెంగూడ, కేశవగూడ, షాబాద్, కుమ్మరిగూడ, గోపిగడ్డ, మల్లారెడ్డిగూడ, సంకేపల్లిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకుని ఇష్టానుసారంగా అనేక పథకాలు దోపిడి చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో తెలంగాణ ప్రజలు విసుకుచెందారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడిందన్నారు. రేపు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందెలా చర్యలు తీసుకుంటామన్నారు. చేతి గుర్తకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేసా_న్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, జయమ్మ వెంకట్‌రెడ్డి, ఆశోక్, మల్లేష్, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి, ఆశ్వక్‌అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, నాయకులు తమ్మలి రవీందర్, పెంటారెడ్డి, పీసరి వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, రాహుల్‌గుప్తా, యాదయ్య, సుభాష్, చెన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అవుశాపూర్ షానూర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు

### - రేపటి నుండి షూరు....




అవుశాపూర్‌లోని షానూర్ బాబా దర్గా దృశ్యం



దర్గాలోని షానూర్ బాబా సమాధి దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త:** శాతధిక సంవత్సరాల చరిత్ర కల్గిన షానూర్ బాబా దర్గ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 26 నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉర్సు నిర్వహకులు మీర్‌షాబుద్దీన్ అలీఖాన్ అలియాస్ ఖాజా నవాబ్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్ షానూర్ బాబా దర్గాలో ఈ నెల 26 నుండి 106 వ ఉర్సు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. భక్తుల కోర్కేలు తీర్చే దర్గాగా పేరొందిన షానూర్ బాబా దర్గాకు హిందు ముస్లీం బేధభావం లేకుండా నిత్యం భక్తులు దర్గాను సందర్శించి దట్టీలు సమర్పించి పూజలు చేస్తారు. హిందు ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా నిలిచే దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రతి సంవత్సరం జరుగుతాయి. ఈ నెల 26 వ తేదిన సందల్, ( గంధం ), 27 వ తేదిన చిరాగ్ ( దీపాలు ) 28 వ తేదిన ముస్లీం మత పెద్దల ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ముస్లీం మత పెద్దలు ఖురాన్ పఠనం చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహకులు అన్నదానం చేస్తారు. ఉర్సు ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పారిశుద్ధ్యంతో పాటు తాగునీరు, వసతి తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా నిర్వహకులు మీర్ హసీం అలిఖాన్, మీర్ మోహినుద్దీన్ అలీఖాన్‌లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల నుండే కాక నగరంలోని వివిద ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాతాధిక ఉర్సు ఉత్సవాలకు పెద్ద భక్తులు విచ్చేసి ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వహకులు కోరారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేసి ప్రసాద్‌కుమార్‌ను గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**మర్పల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకులు మాజి ఎమ్మెల్సీ యాదవరెడ్డి,ప్రసాద్ కుమార్ కుతురు నవన్య. జిల్లా గ్రందాలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి,టి.డి.పి మాజి జిల్లా అద్యక్షులు సుబాష్‌యాదవ్, మండల పార్టీ అద్యక్షులు రవెందర్, రామేశ్వర్,రాచన్న. ఎంపిటీసి స్వప్న సురేస్. మాజి సర్పంచ్ సురేష్, పలువురు నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీకి ఓటు వేసి మాజి మంత్రి గడం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ మాటలు నమ్మరాదని, వారు ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటి పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు..ఈసమావేశంలు పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

### -మాజీ ఎంపిపి రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్



**యాచారం నవంబరు24,ప్రభాతవార్త :** కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు విసిగెత్తిపోయారని యాచారం మాజీ ఎంపిపి రామమూర్తి జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు.గురువారం యాచారం మండల పరిధిలోని నక్కగుట్ట తండాలో మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్ నగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం చేశారు.కెసిఆర్ దురంకారి కుటుంబ పాలనకు విముక్తి పొందే రోజులు దగ్గరలో ఉన్నాయని దుయ్యబట్టారు.రాజ్యాధికారం ఓట్ల కోసమే కెసిఆర్ వ్యూహం పనుతున్నారు.తప్ప ప్రజాసంక్షేమ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నిరుద్యోగులను బిక్షం ఎత్తుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు.కెసిఆర్ పాలనలో సంపన్నులకే మేలు జరిగిందని నిరుపేదలకు అన్యాయం జరిగిందని నిరుపేదలంతా కాంగ్రెస్‌వైపు ఉన్నారని పేర్కొన్నారు.యాచారం మండలం కాంగ్రెస్ కంచుకోటాని కంచుకోటలో అధిక మెజార్టీ రావడానికి సర్వత కృషి చేస్తానని దీమా వ్యక్తం చేశారు.మార్పు కోరుకునే వారందరూ కాంగ్రెస్ కుఓటు వేసి గెలిపించాలని రంగారెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కోరారు.

## 25నుంచి 7వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సెలవు

### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వరిగి నవంబరు24,ప్రభాతవార్త :** జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహిస్తున్నందున పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 25 నుండి డిసెంబర్7వ తేది వరకు సెలవులను ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు,వ్యాపారస్తులు,ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు.తిరిగి డిసెంబర్8 వ వేతిన యధావిధిగా మార్కెట్ యార్డును పున:ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కరీంపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభీషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్

**కోట్‌పల్లి,నవంబరు 24, ప్రభాతవార్త;** వికారాబాద్‌లో గురువారం ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజక వర్గంలో ఉన్న ప్రతి దళితులకు దళితబంధు పథకం అధికారం లోకి రాగనే ఇస్తామని కేసీఆర్ ప్రకటనతో శుక్రవారం కోట్‌పల్లి మండలంలోని మోత్కుపల్లి, బార్వాద్, కరీంపూర్, జిన్నారం, రాంపూర్, ఎన్నారం, తదితర గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈసందర్బంగా కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ మాట్లాడుతూ.గత 75,సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ దళితులను గుర్తించ లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చక దళితులను గుర్తించి దళితబంధు ద్వారా రూ,10, లక్షల చోప్పు దళితబంధు సాయం సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు, అధికారంలోకి రాగనే నియోజక వర్గంలో ప్రతి ఒక దళితునికి దళితబంధు ఇవ్వడం జరుగుతుందన్నారు. దళితబంధు ప్రకటన చేసినందుకు సీఎం కేసీఆర్, ఎంపీ రంజిత్‌రెడ్డి,ఎమ్మెల్యే మెతుకు అనంద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు సత్యం, నాయకులు నర్సిములు, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్, బందయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మిర్జాగూడలో బిజెపి ఎన్నికల ప్రచారం

**శంకర్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:** మరో మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుండడంతో బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసింది. శంకర్‌పల్లి మండలం మిర్జాగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ సంజీవ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ ప్రచారంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి మండలం మిర్జాగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ సంజీవ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారం

## చాపకింద నీరులా ఇంటింటా బిజెపి ప్రచారం



మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో మండల బిజెపి కార్యదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటా బిజెపి ప్రచారం

**మొయినాబాద్, నవంబర్ 24 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలో బిజెపి తన ఎన్నికల ప్రచారాన్ని చాప కింద నీరులా చేసుకుంటూ పోతోంది. ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారానికి మరింత పదును పెట్టింది. మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో మండల బిజెపి కార్యదర్శి గుమ్మాల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, గ్రామ యువకులు శుక్రవారం ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాంరెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోరి ఓటర్లకు అర్థమయ్యే రీతిలో సంక్షేమ పథకాల గురించి గడప గడపకు వెళ్లి ప్రచారం చేపట్టాలని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్ని నిధులు వచ్చాయో ప్రజలకు వివరిస్తుంటే స్వచ్ఛందంగా ప్రజలే ఓటు వేస్తామని హామీలు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యలల గౌతం రెడ్డి, పోతల ప్రభు, కొంగరి నారాయణ రెడ్డి, శ్రీశైలం, చేగురి మధు, పాశం బాలరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



చిలుకూరు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ భద్రప్ప ఆధ్వర్యంలో అమ్డాపూర్ గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**మొయినాబాద్, నవంబర్ 24 ప్రభాతవార్త:** ఎన్నికల తేదీ సమిపిస్తున్న కొద్దీ పార్టీల్లో నాయకులు, కార్యకర్తలు తమకు నచ్చిన పార్టీలోకి జంప్ అవుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగి రోజు రోజుకి ఆ పార్టీలో చేరే వారి సంఖ్య, మద్దతు పెరుగుతోంది. అమ్డాపూర్ గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన 40 మంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలుకూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, చిలుకూరు గ్రామ మాజీ సర్పంచ్ భద్రప్ప ఆధ్వర్యంలో 40 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి భీమ్ భరత్ మాట్లాడుతూ రోజు రోజుకీ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలను బాగా ఆకర్షించాయని, ఎన్నికల మ్యానిఫెస్టో చూసిన తర్వాత మరింత మద్దతు ఇస్తున్నారని తెలిపారు. గడచిన 9 ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరింగింది ఏమీ లేదని, కుటుంబ పాలనతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అజయ్ కుమార్, వివేకానంద, శ్రీనివాస్, కృష్ణ, పవన్, పీటర్, రాజేష్, మహేందర్, జంగయ్య, యాదయ్య, శ్రీశైలం, ఎం.నర్సింహా, కె.నర్సింహా, యాదయ్య, నవీన్, శ్రీను తదితరులు ఉన్నారు.

## బుల్కాపూర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్‌లో నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం

**శంకర్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టింది. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్‌లో నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వారు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తామని చెబుతున్నారని నాయకులు తెలిపారు. బిఆర్ఎస్, బిజెపిల మోసపూరిత వాగ్ధానాలు నమ్మి ఓట్లు వేయవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక కెసిఆర్‌ను గద్దెదింపుదాం

### -కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం నవంబర్ 24, ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న సీఎం కేసిఆర్‌ను గద్దెదింపే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం,గంగారం, తుమ్మలూరు,కేసితండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను హస్తం గుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసిఆర్ ఘోరంగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కేజీ టూ పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి,రైతు రుణమాఫీ వంటి హామీలు ఏమైయ్యాయని సూటిగా ప్రశ్నించారు. హామీల అమల్లో విఫలమైన బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేద్దామని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయని, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదిస్తే మరోమారు ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగాలు, 200యూనిట్ల ఉచిత విద్యుత్,ఇళ్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు రూ.5లక్షలు ఇళ్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్నారు. అదేవిధంగా ఆరు గ్యారంటీలు మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రైతు భరోసా రైతుకు ఏటా ఎకరంకు రూ.15వేలు,రైతుకూలీలకు ఏటా రూ.12వేలు,వరి ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500బోనస్, నెలకు రూ.4వేలు ఫించన్లు,రూ.10లక్షల ఆరోగ్యభీమా,యువ వికాసం కళాశాల విద్యార్థులకు రూ.5లక్షల సహాయం అందిస్తామన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు పథకాలను తప్పని సరిగా ప్రజలకు అందిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అందుబాటులో ఉంటూ న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రఘూమారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాశీశ్వర్ ముదిరాజ్,పాండునాయక్, రాజునాయక్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.